క్లుప్తంగా

ఎంట్రెన్స్ పుస్తకాలు పంపిణీ

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ ఎస్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు గ్రామానికే చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుద్దాల మహిపాల్ గురుకుల ఎంట్రెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికీ రూ.200 విలువైన పుస్తకాలను అందించారు. కొన్నేళ్లుగా పుస్తకాలు అందిస్తున్న మహిపాల్‌ను హెచ్ఎం దాసరి శంకర్ అభినందించారు.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

ఖానాపూర్: యాసంగి పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ సీఈవో భూమి ఆశన్న తెలిపారు. గురువారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. యూరియా బస్తా ధర రూ.267, గ్రోమోర్ 20–20–0–13 ధర రూ.1150, క్రిబ్‌కో డీఏపీ ధర రూ.1350, 25కిలోల 1010 వడ్ల బస్తా ధర రూ.885గా ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేవా క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్‌చైన్‌గేట్: కుమ్మర ఉద్యోగుల సంక్షేమ సంఘం(కేవా) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం తన నివాసంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇందులో కేవా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొడిశెట్టి పరమేశ్వర్, పోతుగంటి సాయన్న, శ్రీనివాస్, శంకర్, చంద్రయ్య, రవికాంత్, ముత్యం, నారాయణ, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి కల్పిస్తాం


తయారీ పరిశీలిస్తున్న వేణుగోపాల్ రెడ్డి

కుంటాల: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఉపాధి కల్పిస్తామని స్త్రీనిధి డీ జీ ఎం వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుంటాలలోని రేలా బయోడిగ్రేడబుల్ న్యాప్‌కిన్ల తయారీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. న్యాప్‌కిన్ల తయారీ కేంద్రాలను జిల్లాలో ఆయా మండలాల్లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్త్రీ నిధి ద్వారా వుడ్ కార్వింగ్ మిషన్ కోసం రూ.2.50 లక్షలు మంజూరు చేయగా పని తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఎం సరిత, ఏపీఎం అశోక్, సీసీ యూసుఫ్, స్త్రీ నిధి మేనేజర్ స్వాతి ఉన్నారు.

నానూ మహరాజ్ జాతర

సారంగపూర్: మండలంలోని బండరేవుతండాలో నిర్వహిస్తున్న నానూమహరాజ్ జాతర వేడుకలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. పూజారి మంగీలాల్ ప్రత్యేక పూజల అనంతరం పీఈటీ రామ్‌జీ, ఆలయ కమిటీ సభ్యుడు దినేశ్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలలతోపాటు మహారాష్ట్ర నుంచి దాదాపు 30 జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయి. ఆరు జట్లకు పోటీలు నిర్వహించగా.. శుక్రవారం మిగతా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

దేశసేవలో ముందుండాలి

భైంసాటౌన్: యువత దేశ సేవలో ముందుండాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశి అన్నారు. యువజనోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొనగా..ముఖ్య అతిథిగా శ్రీ సరస్వతి శిశు మందిర్ సీనియర్ మాతాజీ సుజాత హాజరై పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూరు విభాగ్ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ గంగాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేశ్, ప్రకాశ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

14,15 తేదీల్లో క్రికెట్ టోర్నీ

ఖానాపూర్/కడెం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 14, 15 తేదీల్లో కడెం మండలం సారంగాపూర్ గ్రామంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్వీ మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమ జిల్లా అధ్యక్షుడు కొప్పుల నరేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి ఎలాంటి ప్రవేశరుసుం లేదని.. కడెం, ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాల్లోని క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు పూర్తి వివరాలకు ఈనెల 13లోగా కడెం మండలవాసులు 94400 53816, ఖానాపూర్ 99895 86568, దస్తురాబాద్ 94921 37554, పెంబి 83409 12066 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పేకాట స్థావరాలపై దాడులు.. 13 మంది అరెస్ట్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పేకాట స్థావరాలపై పోలీసులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. స్థానిక బైల్‌బజార్ ఏరియాలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.9,330 నగదు, 7 సెల్‌ఫోన్లు, ఆర్.ఆర్ గార్డెన్‌లో ఐదుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.19,500 నగదు, ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఎస్సై సాయికృష్ణ పేర్కొన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పర్వేజ్, సంతోష్ ఉన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు


కడెం: లింగాపూర్‌లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు


భైంసారూరల్: చింతల్‌బోరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


ఖానాపూర్ ఏసీఈ పాఠశాలలో..


నర్సాపూర్(జి): బూరుగుపల్లి(జి) పాఠశాలలో..


భైంసాటౌన్: గౌతమి పాఠశాలలో..


వశిష్ట ఇంపల్స్ విద్యార్థుల సంప్రదాయ వేషధారణ


నిర్మల్‌రూరల్: విన్నర్స్ ఒలింపియాడ్‌లో..


నిర్మల్‌రూరల్: చాణక్య పాఠశాలలో..


జిల్లాకేంద్రంలోని బచ్‌పన్ హైస్కూల్‌లో..

జిల్లావ్యాప్తంగా గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, సంస్కృతి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బసవన్నల విన్యాసాలు, గొబ్బెమ్మలు, రేగుపండ్లు, భోగి మంటలతో వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఖానాపూర్‌లో ధ్రువ హైస్కూల్‌లో, అంగడి బజార్ ఏసీఈ పాఠశాలలో, కడెం మండలం లింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శలు అలరించాయి. కుంటాల మండలం కల్లూర్ వాసవి కళాశాలలో భోగి మంటల వేడుకలు జరుపుకొన్నారు. పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ పతంగుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బచ్‌పన్ ప్లే స్కూల్, శ్రీవాణి విద్యానికేతన్, వశిష్ట ఇంపల్స్ స్కూల్, వాసవి పాఠశాల, విన్నర్స్ ఒలంపియాడ్, నర్సింగ్‌రావు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కైట్‌ఫెస్టివల్, ఫుడ్ స్టాల్, భోగి మంటలు అలరించాయి. మామడ మండలం ఆరేపల్లి, తాండ్ర పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. భైంసాలోని శ్రీ గౌతమి పాఠశాలలోబొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.నర్సాపూర్(జి) మండలం బూరుగుపల్లి(జి) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, భైంసా మండలం చింతల్‌బోరి పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.

–సాక్షి నెట్‌వర్క్

ఈరోజు

ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నిక

భైంసారూరల్: భైంసా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీలను ఎన్నుకోనున్నట్లు ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. ఇటీవల ఎంపీపీ కల్పనజాదవ్, వైస్ ఎంపీపీ గంగాధర్ తమ పదవులకు రాజీనామా చేశారన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకునేందుకు సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉడుంపూర్‌లో రక్తదాన శిబిరం

కడెం: మండలంలోని ఉడుంపూర్‌లో నవయువశివ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గైక్వాడ్ శశిపాటిల్ జ్ఞాపకార్థం శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు యూత్ గౌరవ అధ్యక్షుడు కాశవేణి తిరుపతి ప్రకటనలో తెలిపారు.

పోటీలు ప్రారంభం

తానూరు: మండలంలోని బోరిగాం లో శ్రీరామ్ సేనా యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ పోటీలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.21 వేలు, ద్వితీయ బహుమతి రూ.11 వేలు ఉంటుందని పేర్కొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

దిలావర్‌పూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి వైష్ణవి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో విజయవంతంగా ఆపరేషన్ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కలిసి రూ.ఆరువేలను చిన్నారి కుటుంబసభ్యులకు అందించారు.

అటవీ సంరక్షణ అందరి బాధ్యత

పెంబి: అటవీ సంరక్షణతోపాటు అడవిలో జీవిస్తున్న జంతువులను కాపాడుకోవడం అందరి బాధ్యతని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రతాప్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని లోతర్యతాండ, గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామాల్లో పెంబి రేంజ్ ఆధ్వర్యంలో గిరిజనులకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ, అడవిలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అడవికి నిప్పు మానవాళికే ముప్పని.. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు లచ్చయ్య, సంతోష్, ఉదయ్‌కుమార్, శివ, మనోహర్ తదితరులున్నారు.


అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ సిబ్బంది

ప్రారంభమైన పోటీలు

పెంబి: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం పెండల సురేశ్ స్మారకార్థం క్రికెట్ టోర్నీ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో 40జట్లు పాల్గొంటున్నాయని.. విజేతకు రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, సుధాకర్, ఎస్సై రజనికాంత్ తదితరులున్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

ఖానాపూర్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి.. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నియంతపాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెట్టారన్నారు. అప్పుల పేరిట కాలయాపన చేయవద్దన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే గెలుపులో భాగస్వామ్యమైన కమ్యూనిస్ట్ పార్టీలను ఎన్నికల అనంతరం కాంగ్రెస్ గుర్తించకపోవడం సరికాదని పేర్కొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

• భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి

లోకేశ్వరం: ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం లోకేశ్వరంలోని రైస్ మిల్లులను పరిశీలించారు. సీఎంఆర్ విషయమై రైస్‌మిల్ యాజమానులతో మాట్లాడారు. తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో సోలమాన్‌రాజ్ ఉన్నారు.

ఉద్యోగులకు వేతనాలు విడుదల చేయాలి

తానూరు: సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేసే ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్నయాదవ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష పరిధిలో పని చేసే సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కేజీబీవీలో పనిచేసే ఉద్యోగులు, పాఠశాలలో పని చేసే పీటీఐ ఉపాధ్యాయులకు రెండు నెలల వేతనాలు రాలేదన్నారు. ఉద్యోగుల వేతన సవరణపై ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు.

పట్టుదల, ప్రణాళికతో చదవాలి

• డీఈవో రవీందర్‌రెడ్డి

నిర్మల్‌రూరల్: విద్యార్థుల భవిష్యత్‌కు చదివే పునాది అని.. పట్టుదల, ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఈద్గాం ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. పాఠ్యాంశాలను ఎక్కువగా రివిజన్ చేయడంతోపాటు ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా విని కఠిన అంశాలను ఎక్కువగా అభ్యాసం చేయాలన్నారు. సంక్రాంతి సెలవుల్లో అభ్యాస దీపికలను సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇందులో జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, ప్రధానోపాధ్యాయులు నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సూచనలు చేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

ఫౌండేషన్ చేయూతతో వీవీ నియామకం

లోకేశ్వరం: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మండలంలోని బిలోలి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగాయి సందీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకు రూ.ఐదు వేలు అందించి విద్యావలంటీర్‌ను నియమించినట్లు ప్రధానోపాధ్యాయుడు ముత్తన్న అన్నారు. గురువారం పాఠశాలలో విద్యావలంటీర్‌కు రూ.ఐదు వేల వేతనాన్ని హెచ్ఎం అందించారు. నర్సింగ్‌రావు, వీడీసీ సభ్యులు కాంతారావు, మంగాయి నర్సింగ్‌రావు, విద్యాకమిటీ చైర్మన్ వాహిద్, సాయిలు, అహ్మద్, షఫీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

వడ్డె ఓబన్న జయంతి

నర్సాపూర్(జి): స్వాతంత్య్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న జయంతిని గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుంజి సంతోష్‌కుమార్, వడ్డెరాజ్ పిలుపుమేరకు ఓబన్న జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, రైబస జిల్లా సభ్యుడు కొండ్ర రమేశ్, రైబస మండల అధ్యక్షుడు గోపిడి గంగా రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, బీజేపీ అధికార ప్రతినిధి బర్కుంట నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

• ఖానాపూర్ సీఐ మోహన్

ఖానాపూర్: ప్రజలు స్వచ్ఛందంగా కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఖానాపూర్ సీఐ మోహన్ అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు పరిధిలోని కరీంకాలనీలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ధ్రువపత్రాలు సరిగా లేని 54 ద్విచక్రవాహనాలతోపాటు 4 ఆటోలను స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు లింబాద్రి, రజనీకాంత్, రాజు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.


పట్టుకున్న వాహనాలతో పోలీస్ అధికారులు

పేదవిద్యార్థుల శిక్షణకు చేయూతనిస్తా

ఖానాపూర్: ఖానాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు హైదరాబాద్ అమీగోస్ ఐఏఎస్ అకాడమీలో గ్రూప్–1, గ్రూప్–2తో పాటు సివిల్స్ కోచింగ్ తీసుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ అమీ గోస్ ఐఏఎస్ అకాడమీలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఉన్నత భవిష్యత్ కోసం చదువుకోవడమే మార్గమన్నారు. అకాడమీ చైర్మన్ ముస్కు రమణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది జాన్సన్‌నాయక్‌ను సన్మానించారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జాన్సన్‌నాయక్

చిన్నారులకు నిర్మల్ ఎమ్మెల్యే అభినందన

నిర్మల్‌టౌన్: గతేడాది డిసెంబర్ 24న భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనలో జిల్లా కేంద్రంలోని అక్షయ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్లు అయిన శృతి మాల్వే–చంద్రప్రకాశ్ దంపతుల కుమార్తె శాన్వి మాల్వే పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శాన్వి మాల్వేను, చిన్నారి నాట్య గురువు అంజలిరెడ్డిని అభినందించారు.

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మేకార్తి కల్యాణి–విద్యాసాగర్ దంపతుల కుమార్తె నిహీరా ఇటీవల గిన్నిస్ రికార్డులో చోటు సాధించిన నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. గురువారం తన నివాసంలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి చిన్నారి నిహీరాను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఘనతలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.


శాన్వితో మహేశ్వర్‌రెడ్డి

ఆస్పత్రి సెక్యూరిటీ గార్డులకు సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న అన్వర్ ఖాన్, లక్ష్మిలను గురువారం ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, వైద్యులు, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అభినందించారు. ఇటీవల చించాల గ్రామానికి చెందిన శ్రీజ ఆస్పత్రిలో రూ.3800 పోగొట్టుకోగా అన్వర్‌ఖాన్‌కు లభించగా ఆమెకు తిరిగి అందజేశారు. నిగ్వా గ్రామానికి చెందిన అమృత రూ.13వేలు పోగొట్టుకోగా లక్ష్మికి దొరకడంతో వైద్యుల సాయంతో తిరిగి బాధితురాలికి అందజేశారు. నిజాయతీ చాటుకున్న సెక్యూరిటీ గార్డులను వైద్యులు సన్మానించారు.


నిజాయతీ చాటిన సెక్యూరిటీ గార్డులను అభినందిస్తున్న సూపరింటెండెంట్ కాశీనాథ్

కరెంట్ బిల్లు ఆదాకు యత్నం


గణేశ్‌నగర్‌లో వినియోగిస్తున్న పవర్‌బోరు


రాజీవ్‌నగర్‌లో పవర్ బోర్ స్థానంలో చేతిపంపు ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది

• భైంసాలో పవర్ బోర్లు తొలగించి చేతిపంపులు బిగిస్తున్న సిబ్బంది

భైంసాటౌన్: పట్టణంలో మిషన్ భగీరథ పనులు దాదాపు పూర్తయ్యాయి. కొన్ని ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నల్లాల ద్వారా నీరు అందుతోంది. మరికొన్నిచోట్ల నీరందడం లేదు. ఆయా ప్రాంతాల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో వేసిన పవర్‌బోర్ల ద్వారానే నీటి ట్యాంకులను నింపి నీరందిస్తున్నారు. దీంతో పవర్‌బోర్ల వినియోగం, వీధి దీపాల నిర్వహణకు బల్దియాకు నెలకు రూ.10లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో బిల్లు, నిర్వహణ ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా పవర్ బోర్ల స్థానంలో చేతిపంపులను బిగిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో భగీరథ నీరు అందుతున్న ప్రాంతాల్లో పవర్‌బోర్లను తొలగించి చేతిపంపులు బిగిస్తున్నారు. రాజీవ్‌నగర్, ఓవైసీనగర్, సిద్ధార్థనగర్, పులేనగర్, తదితర ప్రాంతాల్లో 25 పవర్‌బోర్ల స్థానంలో చేతిపంపులను బిగించనున్నట్లు కమిషనర్ వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

కడెం: గతేడాది జూన్ నుంచి బిల్లులు, వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని.. వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి రాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి గురువారం కడెంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణ దుకాణాల్లో అప్పులు చేసి విద్యార్థులకు భోజనాలు పెడుతున్నామని.. పెరిగిన ధరలకనుగుణంగా బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి వెంకవ్వ, కార్మికులు ఉన్నారు.


వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్, డైరీలను జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, తహసీల్దార్ మోతీరాం, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజారాం, సురేశ్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులకు క్యాలెండర్, డైరీ అందించారు. ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, నాయకులు భోజన్న, బండి ప్రశాంత్, పోతన్న, దేవేందర్, రాజేందర్, మహేందర్, నవీన్, జయసుందర్ తదితరులున్నారు.

ఎల్వి పాఠశాలలో..

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ప్రధానోపాధ్యాయుడు నరేందర్ ఆవిష్కరించారు. ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు భూమన్నయాదవ్, ఉపాధ్యాయులు మాధవ్‌రావ్, సుదర్శన్, వెంకటేశ్, గంగారాణి, గీత ఉన్నారు.


తానూరు: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వివేకానందుడి జయంతి

నర్సాపూర్(జి):మండల కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో గురువారం ముందస్తు స్వామి వివేకానందుడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. విద్యార్థులు వివేకానందుడి వేషధారణలో అలరించారు. కరస్పాండెంట్ మంచిర్యాల శ్రవణ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సాయి మాధురి, అంకిత, అమల, గీత, లత పాల్గొన్నారు.